ప్రతి :-

విషయము : - ఆస్థిపన్ను-పురపాలక సంఘం పరిధిలోని పూర్వ గ్రామ పంచాయతీలలో ప్రతి గ్రామపంచాయతీకి ఒక పన్ను రేటు ఉండటం వలన ప్రస్తుతం పురపాలక సంఘ పరిధి మొత్తమునకు ఒకే విధమైన పన్నురేటు నిర్ణయించుటకు ఆమోదము-గురించి.

-0-

పై విషయానుసారము గౌ॥ కౌన్సిల్ వారికి సమర్పించునది ఏమనగా! ఫిర్జాదీగూడ, మేడిపల్లి, పర్వతాపూర్ గ్రామ పంచాయతీలను కలిసి ఫిర్జాదీగూడ మున్సిపాలిటీగా ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జిఒఎంఎస్ నెం.103 ఎంఎ&యుడి-సి1 డిపార్ట్‌మెంట్ తేది : 11-04-2016 ద్వారా జారీ చేసిన దరిమిలా ఫిర్జాదీగూడ మున్సిపాలిటీగా మనుగడలో వచ్చి యున్నది. పురపాలక సంఘము ఏర్పడకముందు గల పూర్వ మూడు గ్రామపంచాయతీలలో మూడు రకముల పన్నురేట్లు ఈ క్రింది విధముగా కలవు.

| | | |
|---|---|---|
| 1. | ఫిర్జాదీగూడ - | 0.15% (నివాస భవనములకు) |
| | | 0.30% (నివాసేతర భవనాలకు) |
| | | 0.40% (అపార్టుమెంట్స్‌కు) |
| 2. | పర్వతాపూర్ - | 0.12% (అన్ని భవనములకు) |
| 3. | మేడిపల్లి - | 0.12% (అన్ని భవనములకు) |

పై విధముగా వివిధ రకాల పన్నురేట్లు ఉండటం వలన మరియు మేడిపల్లి, పర్వతాపూర్ గ్రామ పంచాయతీల పరిధిలో నివాసేతర భవనాలకు ప్రత్యేక పన్ను రేటు లేనందు వలన, పురపాలక సంఘమునకు ఆర్థిక నష్టము కలుగుటయే గాక, ఇతర ఇబ్బందులు అనగా ప్రక్క ప్రక్కనే గల ఒకే రకమైన కొలతలు మరియు ఉపయోగము గల భవనములకు విరుద్ధమైన పన్ను మదింపు వంటి ఇబ్బందుల వలన భవన యజమానుల నుండి తీవ్ర విమర్శలు ఎదుర్కొవలసి వచ్చుచున్నది.

కావున ఇట్టి ఇబ్బందులను అధిగమించుటకు మరియు పురపాలక సంఘమునకు ఆర్థిక నష్టము జరుగకుండా ఉండుటకు గాను పురపాలక సంఘ పరిధి మొత్తమునకు వర్తించు విధముగా ఈ క్రింది పన్ను రేట్లు విధించుటకు ప్రతిపాదించనైనది.

పన్ను రేటు = 0.15% మార్కెట్ విలువపై (నివాస భవనములకు)
పన్ను రేటు = 0.30% మార్కెట్ విలువపై (నివాసేతర భవనములకు)

కావున పురపాలక సంఘ పరిధి మొత్తమునకు పైన సూచించిన పన్ను రేట్లు వర్తింపచేయుటకు గాను మరియు పై అధికారుల నుండి తదుపరి ఆదేశములు వచ్చు వరకు ప్రస్తుతము అమలగుచున్న ఆస్థి విలువ ఆధారిత పన్ను మదింపు కొనసాగించుటకు గాను ఆమోదము కొరకు ఫైలు శ్రీయుత ప్రత్యేక అధికారి గారి ముందు ప్రవేశపెట్టనైనది.

కౌన్సిల్ తీర్మానము నెం. : 24, తేది 30-06-2016
"ఆమోదించనైనది"

సం/-
ప్రత్యేక అధికారి
ఫిర్జాదీగూడ పురపాలక సంఘం
"నిజప్రతి"

కమిషనర్
ఫిర్జాదీగూడ పురపాలక సంఘం

Scanned by CamScanner